**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ. 12.07.2026** **సమయం18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవన నిర్మాణానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ భూమి పూజ నిర్వహించారు.
2. కాళేశ్వరం పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆరోపించారు.
3. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో సుమారు 275 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు
4. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రేపు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

.................................................................

**జగిత్యాల కేంద్రీయ విద్యాలయ:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవన నిర్మాణానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ , జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జగిత్యాల ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్ కుమార్ తదితరులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...

**(అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సౌండ్ బైట్ )**

పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని అన్నారు.

**(ధర్మపురి అరవింద్ సౌండ్ బైట్)**

.... పిటిసి-జగిత్యాల

**కాళేశ్వరం - రాంచందర్ రావు....**

కాళేశ్వరం పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. బ్యారేజీల పునరుద్ధరణ పనులను కాంగ్రెస్ సర్కార్ గాలికి వదిలేసిందని లేఖలో విమర్శించారు. NDSA సిఫారసులను సకాలంలో అమలు చేయకపోవడం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. NDSA నివేదికను అడ్డుపెట్టుకుని ముఖ్యమంత్రి, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు.

.... పి.ఎస్.

**Komati reddy:**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో 274 కోట్ల 79 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మూడు ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభ లో మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

.... పీ టీ సీ- యాదాద్రి భువనగిరి

**Narayanpet....**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో రూ.320 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు రేపు రాష్ట్ర

మంత్రులు  శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు ఈ కార్యక్రమానికి హాజరై పైలాన్‌ను ఆవిష్కరించనున్నారు.

.Ptc, Mahabubnagr

**భట్టి పర్యటన:**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేపు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ప్రాజెక్టు పనులు, సంబంధిత అంశాలపై అధికారులు మంత్రులకు వివరాలు అందించనున్నారు.

......పిటిసి, ములుగు

**నులిపురుగుల నివారణ.......**

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రేపు 13 వతేదీన అన్ని జిల్లాలలో నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజన్న సిరిసిల్ల  జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల సుమారు లక్షా 33వేలా 695 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్టు వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్  ఒక ప్రకటనలో తెలిపారు. రేపు మాత్రలు తీసుకోని వారికి  ఈనెల  20న అందజేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి అపోహలకు గురికాకుండా పిల్లలకు తప్పనిస రిగా మాత్రలు వేయించాలని సూచించారు.  ఈ మాత్రల ద్వారా ఎలాంటి దుష్ప్రభా వాలు ఉండవని, తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. –

కరీంనగర్ జిల్లాలో పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఇప్పటికే సమీక్షా సమావేశంనిర్వహించారు.

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా 1 నుంచి

19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణపై వైద్య, విద్య, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు.

-పిటిసి, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ , కరీంనగర్

**నాగార్జున సాగర్ ప్రాజెక్టు ....**

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయి . మరో మూడు అడుగుల నీరు తోడుకుంటే సాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజ్ కి చేరుతుంది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల కృష్ణ బేసిన్ పరిధిలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురకపోవడంతో  కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు అన్ని వెలవెలబోతున్నాయి..  నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 59 అడుగులు కాగా ప్రస్తుతం 513 అడుగుల నీరు మాత్రమే ఉంది..  మరో మూడు అడుగుల నీరు తోడుకుంటే 510అడుగుల వద్ద నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజ్ కి చేరుకుంటుంది.. 312 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి గాను కేవలం 138 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది.

- Ptc Nalgonda

**దేవాదుల- Kadiyam Srihari:**

రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు  కడియం శ్రీహరి  తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లోకి గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా నీటి పంపింగ్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈరోజు పరిశీలించారు.రాష్ట్రంలో తీవ్ర

వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలే వేసుకోవాలని ఒకవేళ వరి సాగు చేయాల్సి వస్తే ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి పాటించాలని సూచించారు.

-పిటిసి - జనగామ

**సిరిసిల్లతో గానకోకిల అనుబంధం:**

మైసూరులో నిన్న గుండెపోటుతో మృతి చెందిన , గానకోకిల ఎస్. జానకి బాల్యం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోనే సాగింది. . 1945 ప్రాంతంలో ఆమె సిరిసిల్లలో ఉన్నారు. ఆమె తండ్రి ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు కావడంతో ఉద్యోగరీత్యా సిరిసిల్ల కార్మిక క్షేత్రానికి వచ్చారు. సిరిసి ల్లలోనే జానకి సంగీత ఓనమాలు నేర్చుకున్నారు. ఆమె బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం కూడా ఇక్కడే సాగింది. స్థానిక నాదస్వరం
విద్వాంసుడు పైడిస్వామి ఆమెకు మెళకువలు నేర్పారు. తొమ్మిదేళ్ల వయస్సులోనే సిరిసిల్లలో మొట్టమొదటి సారిగా స్టేజీ ఎక్కి పాట పాడారు. తన బాల్య స్మృతులను వెతుక్కుంటూ 2002లో గాయని జానకి సిరిసిల్లకు వచ్చారు. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని బాల్య స్మృతులను నెమరువేసుకున్న ఘటనలను స్థానికులు చర్చించుకుంటున్నారు.

**(సౌండ్ బైట్......జానకి)**

.....పిటిసి-రాజన్నసిరిసిల్ల

**భద్రాద్రి కొత్తగూడెం**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఈ రోజు జిల్లాలోని వలిగొండ మండలం నాగారం గ్రామంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, బూత్ స్థాయి అధికారుల పనితీరును తనిఖీ చేశారు.

...పిటిసి - యాదాద్రి భువనగిరి

**నిర్మల్ ఎన్యుమరేషన్ :**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పరిశీలించారు. ఈ రోజు నిర్మల్ జిల్లా లోని కుంటాల మండలం కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన డిజిటలైజేషన్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

..... పిటిసి, నిర్మల్

**రైతు సంక్షేమం....**

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.కోటి 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

...... పిటిసి-రాజన్నసిరిసిల్ల

**వేములవాడ రాజరాజేశ్వర స్వామి....**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో కోడెమొక్కును చెల్లించుకుంటున్నారు. కల్యాణాలు, అభిషేకం, అన్న పూజ, కుంకుమ పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర ఆర్జిత పూజల్లో పాల్గొంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.

......పిటిసి - రాజన్నసిరిసిల్ల,

**పెన్షనర్లు**

తెలంగాణా ప్రభుత్వం పెన్షన్ దారుల జె.ఎ.సి కోర్ కమిటీ ప్రత్యేక సమావేశం ఈరోజు హైదరాబాద్ లో జరిగింది. పి.ఆర్.సి, కరువు భత్యం వాయిదాలను వెంటనే విడుదల చేయాలని నగదు రహిత ఆరోగ్య పథకం వెంటనే అమలు లోకి తేవాలని కోర్ కమిటీ ఛైర్మన్ కె.లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

..... ప్రెస్ నోట్

**ఎంట్రన్స్**

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ- యంగ్ ఇండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈరోజు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగినట్టు సంస్థ స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ డాక్టర్ ఈ.నవీన్ నికోలస్ తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 5 వేలా 289 మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు.

.... ప్రెస్ నోట్

**హరీష్ రావు-పటాస్ చెరు**

పటాన్ చెరు లో జరిగిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ పై, బి ఎల్ ఏ ల సమావేశంలోమాజీమంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు టి.హరీష్ రావు మాట్లాడారు... ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

..పిటిసి- సంగారెడ్డి

**సర్-సంగారెడ్డి**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలనీ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. మంత్రి ఈరోజు ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడ్ మండలాలలో పర్యటించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)

కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని మునిపల్లి, రాయికోడ్ మండలాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల కు సూచించారు.

...పిటిసి - సంగారెడ్డి

**ఉద్యమకారుల సంక్షేమం....**

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు...మంచిర్యాలలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు., ఈ నెల 16 నుంచి 22 వరకు హైదరాబాద్ బుద్ధ జ్యోతి హాలులో ఉద్యమకారుల అభిప్రాయాలను సేకరిస్తామని తెలిపారు.

...... పీటీసీ - మంచిర్యాల జిల్లా

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఆయా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

**.....పీఎస్**